

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 04 మే 2023

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బీమా తరహాలో గీత కార్మికులకు ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పించినందుకుగాను బుధవారం ఎంపీటీసీ సిలువేరు విష్ణు ఆధ్వర్యంలో గౌడ కులస్తులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సిలువేరు విష్ణు మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిట్టని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను, బెల్లంకొండ నరసింహగౌడ్, మల్లిరెడ్డి కృష్ణారెడ్డి, అంబల్ల రవిగౌడ్, బోడ వెంకటగౌడ్, నాగిరెడ్డి, కర్నాటి శివ, మహేష్, చిలివేరు రమేష్, కర్నాటి ఎల్లయ్య, పర్వతరెడ్డి, నడిమింటి శ్రీకాంత్, జైరాములు తదితరులు పాల్గొన్నారు.

మేడే వేడుకలు

నవతెలంగాణ-మునగాల

మండలంలోని జగన్నాధపురంలో సీపీఐ(ఎం) సీఐటీయూ కార్మిక సంఘాల ఆ ధ్వర్యంలో బుధవారం మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కే. సైదా పాల్గొని మాట్లాడారు. ఈ కార్య క్రమంలో వీరబోయిన వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ వెంపటి వీరబ్రహ్మం, శాఖా కార్యదర్శులు ఎస్‌కే. ఖాజా బీ, భూతం వెంకన్న, వెంపటి వీరబాబు, సీఐటీయూ నాయకులు ఎస్‌కే. నబీ సాహెబ్, హమాలి సంఘం నాయకులు ఎస్‌కే. నాగుల మీరా, అమరగాని వీరబాబు, వెంపటి బుచ్చాలు, రైతు సంఘం గ్రామ నాయకులు భూతం మోహన్ బాబు, నీలారపు కొమరయ్య, మాజీ శాఖ కా ర్యదర్శి సీమ శ్రీనివాసు, పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వడంలో ప్రభుత్వం విఫలం



- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, రాష్ట్ర నాయకులు పుప్పాల మట్టయ్య

నవతెలంగాణ-భువనగిరి

జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, రాష్ట్ర నాయకులు పుప్పాల మట్టయ్య విమర్శించారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు,స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా నిలుస్తూ సమాజానికి నాల్గోస్తంభంగా కొనసాగుతున్న తమకు నిలువ నీడ లేదని ఆవేదన వ్యక్తంచేశారు.జర్నలిస్టులు అద్దె భవనాల్లో ఉంటూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించలేని జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు లేదా ఇంటి స్థలం కేటాయిస్తామని చట్టసభ సాక్షిగా ఇచ్చిన హామీని స్థానిక ఎమ్మెల్యేలు నీరుగారుస్తున్నారని విమర్శించారు.జర్నలిస్టుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు.వెంటనే అర్హులైన జర్నలిస్టులను గుర్తించి ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం రైల్వేపాసులను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, టీపీసీసీ సభ్యులు శతంగళపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు బిసుకుంట్ల సత్యనారాయణ, వలిగొండ ఎంపీపీ వెంకటేశ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏశాల అశోక్ ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్,సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు,



కల్లూరు మల్లేశం, రైతు సంఘం నాయకులు మాటూరి బాలరాజు ఉన్నారు.డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరబోయిన నర్సింహులు ప్రధాన కార్యదర్శి ముత్యాల జలందర్, జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్‌యాదవ్, దాసి శంకర్,జిల్లా కోశాధికారి ఎండీ రఫీ, జిల్లా సహాయ కార్యదర్శి కదిరేణి సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దిగోజు నాగాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగల కుమారస్వామి, ఆరె నర్సింహులు, ఎల్లాంల వెంకటేశ్, మహిళా జర్నలిస్టులు దేవరకొండ లావణ్య, అనూష పాల్గొన్నారు.



ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం

- వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య

నవతెలంగాణ-మునగాల

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.నాగయ్య విమర్శించారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో సుందరయ్య భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని చెప్పారు. చట్టం స్ఫూర్తికే విరుద్ధంగా నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా ఇస్తుందని విమర్శించారు. పేదలకు 60 గజాల ఇంటి స్థలం ఇవ్వడానికి మాత్రం చేతులు రావడంలేదని చెప్పారు. ప్రధానమంత్రి ఆ వాస్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్లు ఇండ్లు కట్టి పేదలకు ఇస్తామని చెప్పిన హామీ ఎమైందని ప్రశ్నించారు. బీజేపీ 8 ఏళ్ల పాలనలో ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. వామపక్షాల పోరాట ఫలితంగా పార్లమెంటు ఆమోదించిన అటవీ హక్కుల చట్టం గ్రామీణ ఉపాధి హామీ చట్టాలను అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం తొక్కి పట్టిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా పోడు, సాగు దారులుగా ఉన్న ఆదివాసి గిరిజనులకు ఇతర పేదలకు భూమిపై హక్కు ప త్రాలు ఇవ్వటం లేదన్నారు. కార్పొరేట్ బహుళ కంపెనీలకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం పేరుతో అడవులు పెం చడం పేరుతో విలువైన అటవీ భూము లు ఇతర సంపదను కట్ట పెట్టాలని చూ స్తుందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి హామీ ని ధులను గత సంవత్సరం కేటాయించిన లక్ష కోట్ల నుండి 60 వేలకోట్లకు బడ్జెట్ కుదించిందని చెప్పారు. ఉపాధి కూలి రోజుకు 600 గా పెంచి 200 రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలందరికి జీవో నెంబర్ 58, 59 ప్రకారం రెగ్యులర్ చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను తక్షణమే ఇవ్వాలని డి మాండ్ చేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, వెలిది పద్మావతి, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, పఠాన్ మహబూబ్ అలీ, నారసాని వెంకటేశ్వర్లు, సోమపంగు జానయ్య, కడెం కుమార్, జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర రామ్ చరణ్, బుడిగ ధనుంజయ్ గౌడ్ ,షేక్ సైదా హుస్సే న్, లింగయ్య ,వెంకన్న పాల్గొన్నారు.

వీఓఏలకు రూ.26 వేల కనీసవేతనం ఇవ్వాలి

- లేదంటే సమ్మెను ఉధృతం చేస్తాం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఐకేపీ, వీఓఏలను సెర్పు ఉద్యోగులుగా గుర్తించాలని, అప్పటి వరకు రూ.26 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకేపీ, వీఓఏల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి నిరసిస్తూ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం నల్లగొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో సుమారు 18 వేల మంది వీఓఏలు గ్రామ సంఘాలకు సహాయకులుగా 19 సంవత్సరాల నుండి అనేక కష్టనష్టాలకోర్చి రూ.3,900 వేతనంతో పని చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల



మీద ఆశతో వేతనాలు పెరుగుతాయని, ఉద్యోగాలు పర్మనెంట్ అవుతాయని 9 సంవత్సరాలుగా కళ్ళు కాయలు కాసేలాగా చూసి గత్యంతరం లేకనే సమ్మెలోకి వెళ్ళారని పేర్కొన్నారు. ఇప్పటికీ 17 రోజులు గడుస్తున్నా ప్రభుత్వానికి కనీసం చలనం లేదని విమర్శించారు.

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించి 10 లక్షల ఆరోగ్యం, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, అర్హత కలిగిన వారిని సీసీలుగా నియమించాలని డిమాండ్ చేశారు. వీవోల గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలు నేరుగా వీవోఏ ల ఎకౌంట్లలో వేయాలని కోరారు. వీవోఏల సమస్యలను తక్షణం పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణచారి, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ, బీ.గణేష్, అద్దంకి నరసింహ, తెలంగాణ ఐకేపీ, వీవోఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కె.శరత్, జిల్లా నాయకులు ఎస్‌కే. సైదాబీ, ఐకేపీ, బీఆర్‌టీయూ నాయకులు సిహెచ్.దుర్గయ్య, లక్ష్మీ పాపయ్య సులోచన, సీఐటీయూ యూనియన్ నాయకులు టీ. రాందాస్, జంగయ్య, అహల్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-మునగాల

మండలంలోని తాడ్వాయి, మునగాల గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు రవాణా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు అధైర్యపడవద్దని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.అనంతరం మునగాల మండలకేంద్రంలోని బాలాజీ రైస్‌మిల్లును పరిశీలించారు. రైస్ మిల్లు యజమానులు దిగుమతులు త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలను పెంచి దిగుమతులు వెంటనే అయ్యే విధంగా చూడాలని తెలిపారు.ఆయన వెంట పలువురు అధికారులు,సిబ్బంది ఉన్నారు.

లారీల కొరతను తీర్చాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

ఐకేపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు లారీల కొరత ప్రధాన అవరోధంగా మారిందని, జిల్లా కలెక్టర్ వెంటనే దీనిపై దృష్టి సారించి తగిన లారీలతో ఎగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం పాలడుగు బృందం నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన కంచనపల్లి ఐకేపీ కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు సమస్యలను, రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యంను రైతులు ఐకేపీ కేంద్రాలలో పోసి కొనుగోలు కోసం కండ్లు కాయలు కాసేలా చూసే పరిస్థితి దాపురించింద న్నారు. ఐకేపీ కేంద్రాల్లో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నప్పటికీ తీవ్రమైన లారీల కొరత వలన రోజుకు ఒక లారీ బస్తాలు కూడా తరలించే పరిస్థితి లేదని, లారీల కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు జయలక్ష్మి మాట్లాడుతూ పండించిన పంటను ఐకేపీల్లో నెల రోజులుగా నిల్వ ఉంచామని, తీవ్రమైన వర్షాలకు మొలకెత్తే ప్రమాదం ఉందని, కాంటా పెడుతున్నప్పటికీ లారీల కొరత సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో తీవ్రంగా లారీలా కొరత ఉందని క్రమ పద్ధతిలో ట్రాక్టర్లు కూడా అనుమతించి ధాన్యాన్ని తరలించాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, పద్మారెడ్డి, గడ్డం నవీన్, కట్ట లింగయ్య, మద్దిరాల లింగారెడ్డి, సూరి కట్టా లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి తడిసిన ముద్దైన ధాన్యం

నవతెలంగాణ-మునగాల

అకాల వర్షాలు రైతులను నిండా ముంచుతున్నాయి.బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి



నర్సింహులగూడెం ఐకేపీ సెంటర్‌లో ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయ్యింది.భారీగా కురిసిన వర్షానికి ఐకేపీ సెంటర్‌లో వడ్ల రాసులు నీటిలో మునిగిపోయాయి.వేలాది బస్తాల ధాన్యం నీటి పాలైంది.గత వా రం రోజులుగా వానలు వెంటాడటంతో రైతులు లబోదిబోమంటున్నారు. తడిసిన ధాన్యం మొక్కలు వస్తున్నాయ ని రైతులు బావురుమంటున్నారు.ఐకేపీ సెంటర్‌లో ధాన్యం కాంటాలు సక్రమంగా జరగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.సకాలంలో తూకాలు వేయకపోవ డంతో తాము నష్టాల పాలౌతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.త్వరితగతిన కాంటాలు వేసి తమ వెతలు తీర్చాలని రైతులు కోరుతున్నారు.

బ్యూటిషన్ కోర్సులో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కిశోర బాలికల పథకం ద్వారా ఈనెల 8 నుండి బ్యూటిషన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఏ.అనిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన బాలికలు 8వ తరగతి చదివి ఉత్తీర్ణత కాకపోయినప్పటికీ 15 నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు గల వారు ఆయా సీడీపీఓల పరిధిలో సంప్రదించాలని, నల్లగొండ మండలానికి సంబంధించి దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం) నల్లగొండ నందు సంప్రదించాలి అన్నారు. మరిన్ని వివరాలకు 7660022517 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ కోదాదరూరల్

మండలపరిధిలోని కూచిపూడి, నల్లబండగూడెం గ్రామాలలో అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కూచిపూడి



గ్రామంలోని మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నల్లబండగూడెం గ్రామ శివారులో ఉన్న ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని పరిశీలించారు.

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం కాలేదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పులిచింతల ప్రాజెక్టు పూర్తయి దాదాపు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ముంపు గ్రామాలైన వదినేపల్లి, బుగ్గ మాదారం, వెల్లటూరు, కిస్టాపురం, రేపల్లె, తమ్మారం, చింతిరియాల, నెమలిపురి, వెల్లటూరు ఆయా గ్రామాలలో సమస్యలు పూర్తిగా పరిష్కరింపబడలేదని ఎమ్మెల్యే సైదిరెడ్డి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాలలో కొంతమందికి ఇండ్ల స్థలాలు కేటాయింపు జరగలేదని మరికొంతమంది భూములకు నష్టపరిహారం అందలేదన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఇండ్ల స్థలాల కేటాయింపు మౌలిక వసతుల కలపన వంటి సమస్యలు ఇంకా ఉన్నాయని చెప్పారు. ఎల్లప్పుడూ కేటాయింపు దేవాలయాల నిర్మాణం బారియల్ గ్రౌండ్స్ ఏర్పాటు ముంపు గ్రామాల ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు వాళ్ల సమస్యల పరిష్కరించాలన్నారు. ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక ప్రత్యేక అధికారిని నియమించి నివేదిక తయారు చేయించి వారికి అన్ని రకాలైన పరిహారం అందేలా చూడాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎమ్మెల్యే సైదిరెడ్డికి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సమస్యలను వివరించారు. ఆర్డీఓ వెంకరెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ఆయా గ్రామాల ప్రజలకు అందిన పరిహారం గురించి తెలియజేస్తూ ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిచింతల నేటిపారుదల శాఖ ఈడీఈలు, నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల ఎమ్మార్వోలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT. RAMANNAPET., Dist. Yadadri Bhongiri
O.S.No.42 OF 2023.

BETWEEN
Boyapally Yadagiri ....Plaintiff.
Versus.
1. Lode Savithramma.
2.Kattanguru Laxmi,
3.ponnagani Nagamma,
4. Rachakonda Anjamma,
5. The Tahasildar, and Joint Sub Registrar, Addagudur Mandal, Yadadri-Distt.
6.To Whomsoever Concerned .....Defendants.

To,
To, whomsoever it may concerned.

SUMMON BY PUBLICATION

The above name Plaintiff has instituted a suit against you for Declaration of Legal Heirs of Deceased Nimmala Veerayya and Nimmala Badramma. regarding their agr icultural lands bearing survey numbers 226, 333/U and 333/Uu. for an extent of Ac. 0-04 gts, Ac.0-16 gts, and Ac.0-16 gts, respectively and that total Ac. 0-36 gts, situated at Veldevi Village, Mandal Addagudur Distt Yadadri.Take notices that the above suit stands Posted to 09.06.2023, at 10.30. A.M. for your Appearance and to file objections if any for the relief claimed by the Plaintiff. You are therefore directed to appear either in person or through an Advocate duly instructed, on aforesaid date. If you fail to appear before the above Hon'ble Court at 10.30.A.M. in person, the case will be heard and decided in your absence as per law.

(By the Order of the Court).
Yadasu Yadaiah, B.Sc.,LL.B., Advocate.
Ramannapet-508113, Distt.Yadadri, T.S.

పదవతరగతి మెమో పోయినది

నేను అనగా గుంట సతీష్‌రెడ్డి తండ్రి: శేఖర్‌రెడ్డి మాలిపురం గ్రామం, తిరుమలగిరి మండలం, సూర్యాపేట జిల్లా.తేది:01.05.2023 సోమవారం నాడు ఫణిగిరి నుండి తిరుమలగిరికి బస్సులో ప్రయాణం చేస్తుండగా పదవతరగతి మెమో పోయినది. ఎవరికైనా కనబడిన లేదా దొరికిన దయచేసి 9652388762 నెంబర్‌కి సమాచారం అందించగలరు.

అకాల వర్షం-అపార నష్టం

- దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వ్యవసాయ మార్కెట్లో కుప్పలుగా పోసిన వరి ధాన్యం తడిసింది.అకాల వర్షంతో ధాన్యం తడవగా రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. తడిసిన ధాన్యం కారణంగా రైతులు దిగాలు చెందుతున్నారు. ఇటీవల రాళ్ల వాన రైతులను అవతల కులం చేసింది.ఆరుగాలం కష్టపడి పంట వ్యవసాయ మార్కెట్కు తీసుకువస్తే కాంటాలు వెంటవెంటనే పెట్టని జాప్యం కారణంగా ధాన్యం తడిసిందని రైతులు వాపోతున్నారు. దాదాపు 15 వేల బస్తాల వరకు కుప్పలుగా మార్కెట్లో ఉన్నట్లు తెలుస్తుంది. మండలంలోని వందల ఎకరాల్లో వరి చేలు ఇంకా కోయాల్సి ఉంది. వర్షం కారణంగా కొంత వరిపంట నేలకొరిగింది. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించి వారం పది రోజులు గడుస్తున్నప్పటికీ



హమాలీల, లారీల కొరత కారణంగా ధాన్యం కొనుగోలు వేగవంతం కాలేదు. ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హమాలీలకు, కార్మికులకు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

రైతు నాయకులు- ఎగిడి మల్లయ్య



అకాల వర్షం కారణంగా రైతుల కల్లాలో వరిధాన్యం పెద్దఎత్తున తడిసింది.వడ్లు తడవడంతో నల్లగా మారుతున్నాయి.ముక్కిపోయి మొలకలు వస్తున్నాయి. మార్కెట్లో వడ్లు వస్తే ఎక్కడ కుప్పలు అక్కడే ఉన్నాయి.తడిసిన ధాన్యంతో రైతులు అల్లాడుతూ దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.వెంటనే తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సైతం సహకరించాలి.వందలో 90 శాతం ధాన్యం తడిసి ముద్దైంది.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
I.A No. 20 of 2023
IN
O.S No. 7 of 2007

Between:
సన్నాయిల మురళీధర్ .....పిటిషనరు/వాది
మరియు
రావుల అచ్చయ్య (Died) మరియు ఇతరులు .....రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
రావుల మంగమ్మ, తండ్రి: లేట్ అచ్చయ్య, వయస్సు: 47 సంవత్సరములు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటినెంబరు: 1-1-103, తాళ్లగడ్డ, సూర్యాపేట టౌన్ మరియు జిల్లా .....రెస్పాండెంట్ నెంబరు:15
రావుల రామయ్య, తండ్రి: లేట్ అచ్చయ్య, వయస్సు: 48 సంవత్సరములు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటినెంబరు: 12-99, జనగాం క్రాస్‌రోడ్స్, సూర్యాపేట టౌన్ మరియు జిల్లా .....రెస్పాండెంట్ నెంబరు:19
కోల నాగమణి, భర్త: వీరభద్రం, వయస్సు:40 సంవత్సరములు, వృత్తి: గృహిణి, ఇంటినెంబరు: 1-3-79/2, కోటమైసమ్మ బజార్, సూర్యాపేట టౌన్ మరియు జిల్లా .....రెస్పాండెంట్ నెంబరు: 20

పై పిటిషన్ లో మిమ్ములను రావుల అచ్చయ్య వారసులుగా పై కేసులో చేర్చుటకు పై పిటిషన్ ను పై గౌరవ కోర్టులో దాఖలు చేయటం జరిగింది. మీకు పలుమార్లు నోటీసులు పంపినా అవి అందక తిరిగి వచ్చుచున్నవి కావున మీ హాజరు కొరకు పై కేసు **తేది.01.06.2023 కు వాయిదా పడినది, కావున ఆ తేదిన ఉదయం. 10.30 గంటలకు మీరు స్వయంగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు.** లేని యెడల పై పిటిషన్ ను మీ పరోక్షంలో గౌరవ కోర్టు వారు తీర్పు చేయగలరు.

(గౌరవ కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు, రాధా కృష్ణ పత్తిపాక,
పిటిషనర్/వాది తరపు న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దేవాలయాలకు మహర్దశ

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని,ఆలయాలకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్ల మండలంలోని ఫత్తేపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి - రజిత దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతనే దేవాలయాల అభివృద్ధి జరుగుతున్నాయన్నారు.గ్రామ ప్రజలు కూడా ఆలయాలకు దానధర్మాలు చేయడం మహాభాగ్యం అన్నారు.ఆలయాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని,సమాజంలో మానవ సంబంధాలు నైతిక విలువలు ఆలయాల పరిరక్షణతోనే పెంపొందుతాయన్నారు.ఆధ్యాత్మికతతో మానసికప్రశాంతత లభిస్తుందన్నారు.అనంతరం దేవాలయం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, చింతకుంట్ల సోమిరెడ్డి, ఎంపీపీ లకుమల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలునర్సయ్య, వైస్‌ఎంపీపీ తాలూరి లక్ష్మీనారాయణ, చిల్లపల్లి పీఏసీఎస్ చైర్మెన్ అనంత శ్రీనివాస్‌గౌడ్, దొండపాటి అప్పిరెడ్డి స్థానిక సర్పంచ్ పల్లెపంగ నాగరాజు ఎంపీటీసీ నాగవేణి గురువయ్య మేడారం ఎంపీటీసీ మండల రాజేష్, చిట్యాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



వైద్య ఖర్చుల కోసం ఆర్థికసాయం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



నల్లగొండ మున్సిపాలిటీ 28 వార్డు ఒంటి స్థంభంకి చెందిన కూరెళ్ల సరస్వతి క్రానిక్ లివర్ తీవ్ర సమస్యతో బాధపడుతుంది. స్థానిక నాయకుల నుండి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజుయాదవ్ విషయం తెలుసుకొని బుధవారం ఆమె ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైద్య ఖర్చుల నిమ్మితం రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో లగడపురం వెంకన్న, కునుకుంట్ల కృష్ణయ్య, పేరం మల్లేష్, ఎల్లేంల యాది, కునుకుంట్ల ఉపేందర్ , పండుగ వెంకన్న, సాలయ్య, నల్లబోతు యాదగిరి, గంగరాజు, ముడిగ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్ఎస్పీ

నవతెలంగాణ-చిట్యాల



నూతన వధూవరులను బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆశీర్వదించారు. బుధవారం చిట్యాల మండలంలోని వెలిమినేడులో బీఎస్పీ మండల అధ్యక్షురాలు చుక్క పూజిత - పరుశరామ్ వివాహానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ , రాష్ట్ర కార్యదర్శి నర్ర నిర్మల, జిల్లా ఇంచార్జి ఆదిమల్ల గోవర్ధన్, జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు, జిల్లా ఈసి మెంబెర్ గ్యార మారయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ తదితరులు పాల్గొన్నారు.

పునరావాసానికి చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



డిండి ఎత్తి పోతల పథకం కింద శివన్నగూడెం రిజర్వాయర్ సంబంధించి ముంపుకు గురైన నర్సిరెడ్డి గూడెం నివాసిత గ్రామస్థులకు చింతపల్లి గ్రామంలో పునరావాసం కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులతో కిష్టరాయపల్లి రిజర్వాయర్, శివన్నగూడెం రిజర్వాయర్, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్, అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు, శివన్నగూడెం నర్సిరెడ్డి గ్రామ నిర్వాసితులకు అర్ అండ్ ఆర్ ప్యాకేజీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివన్నగూడెం ప్రాజెక్ట్ నర్సిరెడ్డి గ్రామస్థులకు చింతపల్లి గ్రామంలో భూ సేకరణ పూర్తయినందున ఆ భూములను ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని అధికారులకు సూచించారు. పునరావాసం కల్పించడానికి చింతపల్లి గ్రామంలో లేఅవుట్ వేసి ప్లాట్ చేయాలని అధికారులకు చెప్పారు. ఆ ప్రాంతంలో అన్ని శాఖల అధికారులను భాగస్వాములను చేసి అన్ని మౌలిక సౌకర్యాలతో అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ సేకరణ ఇరిగేషన్ రిక్విజేషన్ ఎంత ఇచ్చారు, ఇప్పటివరకు జరిగిన పనుల ప్రగతి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పనులు జరిగిన దానికి ఎంత నష్టపరిహారం చెల్లించారు, ఇంకా ఎంత మొత్తం చెల్లించాల్సి ఉంది అనే విషయాలపై చర్చించారు. అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా జరిగిన భూసేకరణ పనులలో జాప్యం జరగకుండా వెంటనే పూర్తి చేయుటకు సంబంధిత ఏజెన్సీ వారితో పెగ్ మార్కింగ్ వారం రోజులలో పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను, ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ పూర్తి అయిన దగ్గర వెంటనే పనులు జరిగేలా ఆర్డీవోలు తహశీల్దార్ లను సమన్వయం చేసి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భాస్కరరావు, భూ సేకరణ ప్రత్యేక కలెక్టర్ ఎల్‌ఏ, అర్ అండ్ అర్ యూనిట్ 1 రోహిత్ సింగ్, ఆర్డీఓ లు జయచంద్రారెడ్డి, గోపి రామ్ నాయక్, ఇరిగేషన్, అర్‌డబ్ల్యూఎస్, అర్ అండ్‌బీ ఇంజనీర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



కార్మిక వర్గ చైతన్యానికి, ఐక్యతకు ప్రతి రూపమే మేడే దినోత్సవమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం, వెంకటాపురం గ్రామాలలో మంగళవారం రాత్రి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిపిన మేడే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలు ఉన్నంత కాలం ఎర్ర జెండా ఉంటుందని, ఎర్రజండా పేదల పక్షపాతి అని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) జెండాలను జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, సీఐటీయూ జండాను నారబోయిన శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు మాదగోని వెంకన్న చొప్పరి లింగయ్య, బొబ్బిలి వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శేఖర్‌రెడ్డి, అవిశెట్టి పెద్దనర్సింహ, పోతులూరి, రుద్రవరం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మారెడ్డి స్తూపం ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీపీఐ(ఎం) నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి స్థూపాన్ని సీపీఐ(ఎం) మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఆటుపోట్లు ఎదురైనా ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ఎవరెన్ని ప్రలోభాలు పెట్టిన లక్ష్మారెడ్డి చివరి వరకు ఎర్రజెండా సానుభూతిపరులుగా కొనసాగారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గడ్డం దశరథరెడ్డి, నెలికంటి నరసింహ, నాతి వెంకట్రామయ్య, సుర్కంటి రామ్‌రెడ్డి, అరూరి సబయా, గ్రామ కార్యదర్శి పంది నరేష్, దేశ బోయిన లింగస్వామి, గడ్డం సత్తిరెడ్డి, ఎల్లంల బసవయ్య, గడ్డం రామకృష్ణారెడ్డి, మామిడి రాములు, గడ్డం చంద్రారెడ్డి, బొంగు స్వామి, బొంతల నర్సిరెడ్డి, చిర్రగోని లింగయ్య, అరూరి ఉషయ్య, బొంతల సాయి ప్రసాద్‌రెడ్డి, మంకాల యాదయ్య, అరుణ్ అజిత తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా సీసీ రోడ్లు

- కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ బిల్లులు నిలిపి వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో ఇటీవల వేసిన సీసీ రోడ్ల నిర్మాణం పనులు బుధవారం సీపీఐ(ఎం) మండల బృందం పరిశీలించింది. ఎఫ్ఐడిసి కింద చిట్యాల మున్సిపాలిటీకి మంజూరు ఐన 3 కోట్ల రూపాయల ద్వారా వివిధ వార్డులలో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం పనులు చేయవలసి ఉండగా, శివనేనిగూడెం (1), వెంకటాపురం (6)వ వార్డులలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం పనులు నిబంధనలు ఖాతరు చేయకుండా వేయటం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. ఇసుకతో కాకుండా డ్రస్ట్ (కంకర పొడి) కలిపి సిమెంట్ రోడ్డు వేశారని ఆరోపించారు. రోడ్ల నిర్మాణం పనులు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకుండా జరుగటం వలన సరైన వాటర్ క్యూరింగ్ కూడా జరగకపోవటం వలన ఎగుడుదిగుడుగా వేశారని, అప్పుడే రోడ్డు పగుళ్ల వడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఈ పనులను ఉన్నతాధికారులు పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా జరిగిన ఈ పనుల ఎంబీ రికార్డులను నిలిపి ప్రభుత్వ ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలను సమీకరించి ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, గ్రామ శాఖ నాయకులు చొప్పరి లింగయ్య, పాలమాకుల అర్జున్, పోతులూరి, వెంకటాచారి, నరసింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ముందు రిలే నిరాహారదీక్ష

- టీడబ్ల్యూజేఎఫ్ నల్లగొండ డివిజన్ అధ్యక్షులు జాజాల కృష్ణ

నవతెలంగాణ-నల్లగొండ

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న నల్లగొండ కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం నల్లగొండ డివిజన్ అధ్యక్షులు జాజాల కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని అనేకమార్లు ప్రకటనలు చేసిందని, కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని తెలిపారు. నిత్యం ప్రజాసేవలో అంకితం అవుతున్న జర్నలిస్టులు కిరాయి ఇళ్లలో అద్దెలు కట్టలేక తీగ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జర్నలిస్టులకు ఇండస్థలాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నో ఏండ్లుగా ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టులు ఎదు రుచూస్తున్నారని, అధికారులు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు సైతం ఇళ్లస్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నియోజవర్గాలలో ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ముందు రిలే నిరాహారదీక్ష చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రావులపెంట వాసికి ఉత్తమ ఫొటోజర్నలిస్ట్ అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ



వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన దొంతిరెడ్డి సుమన్‌రెడ్డికి హై బిజ్ మీడియా అవార్డ్స్-2023లో హైటెక్ సిటీ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో హోంశాఖ మహమ్మద్ అలీ, ఎంపీ రంజిత్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు-2023 అందుకున్నారు. దొంతిరెడ్డి సుమన్‌రెడ్డి గత 15 సంవత్సరాల నుండి జాతీయ ఆంగ్ల దినపత్రిక అయినా ద టైమ్స్ ఆఫ్ ఇండియాలో సీనియర్ ఫోటో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. ఇప్పటివరకు అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రంలో జరిగిన ఫోటో కాంపిటీషన్లో పలు అవార్డులు ప్రముఖుల చేత అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మహమ్మద్ అలీ మాట్లాడుతూ హై బిజ్ మీడియా సంస్థ వారు మీడియా రంగానికి చెందిన జర్నలిస్టులను గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నాలుగు స్తంభాలలో మీడియా కూడా ప్రధానమైనదని, మీడియా అక్షరాన్ని అమ్ముకోవద్దని నిజాన్ని నిర్భయంగా రాయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న హై బిజ్ వ్యవస్థాపకులు రాజగోపాల్‌కు, వారి సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న విగ్రహాలకు నోటీసులు జారీ

నవతెలంగాణ-చండూర్

స్థానిక గుండ్రపల్లి క్రాస్ రోడ్డు, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ముందు నిర్మాణంలో ఉన్న మూడు స్థూపాలకు ఇలాంటి అనుమతులు లేకుండా కొందరి వ్యక్తుల విగ్రహాలు ఏర్పాటు చేయగా బుధవారం మున్సిపల్ అధికారులు గమనించి విగ్రహాలకు నోటీసులు అంటించారు. వారం రోజుల్లో నల్లగొండ జిల్లా విగ్రహ కమిటీ పత్రం కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె

- సమస్యల పరిష్కారం కోసం
- మహనీయులకు వినతి పత్రం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ గత వారం రోజులుగా వివిధ కోణాల్లో నిరసన తెలుపుతున్నారు. అందులో భాగంగా బుధవారం తమ డిమాండ్లను నెరవేర్చాలని, తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతీరావు పూలే, బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి వినతి పత్రాన్ని సమర్పించి



నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : నల్లగొండ ఎండీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను సమ్మె బుధవారంతో ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేపీఎస్‌లు మాట్లాడారు. ఈ సమ్మెకు మద్దతుగా మండల జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, నల్లగొండ మండల అధ్యక్షులు మనమిద్ద సుమన్, జి చెన్నారం సర్పంచ్ ఉప్పునూతల వెంకన్నయాదవ్, ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షపతి, మల్లెపాక వెంకన్న, ఎమ్ఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ :జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా చేస్తున్న సమ్మెకు టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, నాయకులు యం.డి యూసుఫ్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , వంటెపాక సతీష్ , చెరుపల్లి సైదులు , పశుపతి , నల్గొండ మహేష్ , పందిరి సతీష్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: జూనియర్ పంచాయతి కార్యదర్శుల క్రమబద్ధీకరణ కార్యాచరణలో బాగంగా నార్కట్‌పల్లి మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు 6 వ రోజు సమ్మె బుధవారం కొనసాగింది. ఈ సమ్మెకు నార్కట్‌పల్లి మండల కారోబార్ల సంఘం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్‌ల సంఘం అధ్యక్షుడు వర్రే నర్సింహ, ఉపాధ్యక్షులు సామ సునీత తదితర కారోబర్లు పాల్గొన్నారు.

పేదోడి కల సొంతిండ్లు

- ఘనంగా రెండు పడకల గదుల సామూహిక గృహప్రవేశాలు
- లబ్దిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ
- మా దగ్గర అస్త్రాలు ఉన్నాయి విలేకర్లూ తస్మాత్ జాగ్రత్త
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రతి పేదవాడికి కల సొంత ఇంటి నిర్మాణం అని జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, పూర్తి కావడంతో లబ్ధిదారులకు.ఇండ్ల పట్టాల పంపిణీ, సామూహిక గృహప్రవేశాలు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరెందర్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 72 ఇండ్లకు గాను 64 ఇండ్లు పూర్తికాగా వాటిని డ్రా పద్ధతిన, అర్హులైన నిరుపేదలకు ఇండ్ల పట్టాలను అందించారు.

జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డికి సన్మానం

స్వంత గ్రామమైన నక్కలపల్లిలో తాను 2 ఎకరాల భూమిని స్వంత డబ్బులతో కొనుగోలు చేసి కోటి యాభై లక్షలు



విలువ గల 2 ఎకరాల భూమిని నిరుపేదల ఇంటి నిర్మాణానికి విరాళంగా యిచ్చిన జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శాలువాతో సత్కరించారు. ఇలాంటి గొప్ప మనస్సు గల నాయకులు కొద్ది మందే ఉంటారన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటికల నెరవేరుస్తాం

జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి

కేసీఆర్ ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకం చిర స్థాయిలో నిలిచేలా ఉన్నాయన్నారు. ఇలాంటి పేదల పక్షపాతి ప్రభుత్వానికి ఎల్లవేళలా ప్రజలు అండగా నిలవాలన్నారు. అసంపూర్తిగా వున్న 8ఇండ్లను త్వరలో పూర్తి చేయించి అర్హులైన వారికి అందిస్తామని తెలిపారు. అదే విదంగా మిగిలిన నిరుపేదలు ఎవరు భాధ పడవద్దని త్వరలో సొంత ఇంటి స్థలం కలవారికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి 3లక్షల రూపాయలు అందిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రివర్యులు జగదీశ్‌రెడ్డికి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మా దగ్గర అస్త్రాలు ఉన్నాయి

విలేకరులు తస్మాత్ జాగ్రత్త

వాస్తవాస్తవాలను తెలుసుకోకుండా విలేకరులు పత్రికల్లో, చానల్లో ఏది పడితే అది రాయడం.. ప్రసారం చేయడము చేస్తున్నారని తమ పత్రికలు చానళ్ళ ఉన్నాయని అనుకుంటే మా దగ్గర కూడా ఆ స్త్రాలు ఉన్నాయని, విలేకరులు తస్మాత్ జాగ్రత్త అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. తప్పుడు కథనాలు రాసేముందు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆత్మగౌరవం హుందాతనం దెబ్బతినకుండా వార్తలను రాయాలని సూచించారు. వాస్తవాలు రాయాలని ఆయన పేర్కొన్నారు. జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నక్కలపల్లి గ్రామంలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం జిల్లా పరిషత్ చైర్మెన్ తన స్వంత గ్రామమైన నక్కలపల్లిలొ తాను 2 ఎకరాల భూమిని స్వంత డబ్బులతో కొనుగోలు చేసి నిరుపేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చాలని తన తల్లిదండ్రులు బండ చంద్రారెడ్డి - పిచ్చమ్మ జ్ఞాపకార్ధంగా విరాళంగా యిచ్చి, గృహాలను త్వరితగతిన పూర్తి చేయించి, లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి ,స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, మండల రైతు బందు అధ్యక్షులు యానాల అశోక్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, నక్కలపల్లి గ్రామ సర్పంచ్ ఈద మాధవి నర్సింహా, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, ఎంపీటీసీ కనుకు అంజయ్య, సావిత్రి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ సత్తయ్య, సర్పంచులు బద్దం వరమ్మ రాంరెడ్డి, కర్నాటి ఉపేందర్, ఎడమ శేఖర్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవి కుమార్, హౌసింగ్ పిడి రాజ్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ పతయ్య తహసిల్దార్ సైదుల ఎంపీడీవో యాదగిరి, వివిధ శాఖల మండల అధికారులు, వివిధ హెూదాలో వున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాలంవారికుంట చెరువు పనుల పరిశీలన

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో కాలంవారి కుంట చెరువు పై జరుగుతున్న మినీ ట్యాంక్ బండ్ పనులను బుధవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ట్యాంక్ బండ్ కు ప్రభుత్వం రూ. 4.92 కోట్లు కేటాయించిదని తెలిపారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు స్థానిక ప్రజలతో కలసి ఈరోజు ఉదయం 6 గంటల నుంచి మార్నింగ్ వాక్ చేశారు. అందులో భాగంగా పలు కాలనీ లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజలను ఆప్యాయంగా పలుకరించి ముచ్చటించారు. నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యం అని , ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

టీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మెన్ డైమండ్ శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాత్రికేయ వృత్తికి వన్నె తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదుద్దీన్, టీడబ్లుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయ్యుబ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వెంకన్న, కోశాధికారి కె.నాజిమోద్దీన్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మందా సైదులు, జి.జయరాజు, మహేష్, నాగేందర్, ఆర్.రమేష్, హరీష్, ఎన్.నాగభూషణం, నర్సింహా, బంటు సైదులు, ఉమామహేశ్వర్, ఎం.శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముందు ధర్నాకు తరలిన వీఓఏలు

నవతెలంగాణ-నాంపల్లి

ఇందిరా క్రాంతి పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న గ్రామ సంఘం సహాయకులు తమ న్యాయమైన డిమాండ్లను, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేయనున్న ధర్నా కార్యక్రమానికి నాంపల్లి మండలం నుండి తరలివెళ్లారు. ఈ ధర్నా కార్యక్రమానికి వెళ్లిన వారిలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వీవోఏల మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే.సైదాబేగం, ఎస్కే.ఫర్హాన, వెంకటమ్మ, నాంపల్లి రోజారాణి, సంతోష, భవాని, బిక్షపమ్మ వసుమతి, సుజాత, లక్ష్మమ్మ, చంద్రకళ, మమత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగా పూర్తి చేయాలన్నారు. సకాలంలో పనులను పూర్తి చేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో గుండె నొప్పి వచ్చిన తర్వాత సిపిఆర్ చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె.వెంకటేశ్వరరావు, ఎంపీఓ ఝాన్సీ, ఏపీఓ వెంకటేశం, సూపరిండెంట్ సయ్యద్ యాకూబ్, ఏపీఎం సంకు హరి, ఏవో స్పందన, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, తదితరులు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి



- కమిషనర్ కేవీ.రమణచారి

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి సంబంధిత కాంట్రాక్టర్, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో గల ఎల్లమ్మ గుడి ప్రాంతంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మనోరమ హోటల్ ప్రాంతంలో పనులను కూడా తనిఖీ చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ అశోక్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీతన్నకు బీమా పథకం పట్ల హర్షం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో గీతకార్మిక కుటుంబాలకు భరోసాను ఇచ్చేందుకు గీతన్నకు భీమా పథకంను త్వరలో ప్రారంభించాలని నిర్ణయించడం పట్ల తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రమాదశాత్తు గీతవృత్తిలో బాగంగా తాటిచెట్టు పై నుండి పడి మరణిస్తే ఆ గీతకార్మికుని కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు రైతుబంధు పథకం లాగా గీతకార్మికుని కుటుంబంలో ఒకరి ఖాతాలో నేరుగా నగదు జమ అయ్యేలా పథకం రూపొందించడం పట్ల తెలంగాణ లోని గీతకార్మికుల కుటుంబాలు,గౌడ కులస్తులు సీఎం కేసీఆర్‌కు, మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డిలకు ఋణపడి ఉంటారని సంజయ్ దాస్ తెలిపారు.

4, 5 వ తేదీల్లో బాలనర్సింహస్వామి జాతర

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ శివారులోని బాల నరసింహ స్వామి దేవాలయం జాతర మహోత్సవం ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, దేవస్థానం చైర్మెన్ కాకులరపు బొర్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5న శుక్రవారం ఉదయం 11.55 గంటలకు స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ జరుగుతుందని, ఒంటిగంటకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధి హామీ పనుల మస్టర్ల పరిశీలన

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామ పంచాయతీలో గల జానలదిన్న అవాసంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను,మస్టర్లను ఎంపీడీఓ శంకరయ్య బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలన్నారు. కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

గురువారం 04 మే 2023

వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



ఆత్మకూరుఎస్ : మండలంలోని వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ బుధవారం పరిశీలించారు.లోతట్టు ప్రాంతాలైన నసీంపేట, రామన్నగూడెం కేంద్రాలను వేరొక ప్రాంతానికి మార్చాలని ఆదేశించారు. తుమ్మలపెన్‌పహాడ్ వరి ధాన్యం కొనుగోలుకేంద్రంలో రైతులకు పట్టాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.కాంటా అయిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి దివ్య వ్యవసాయ విస్తరణ అధికారి శైలజ, బాలాజీ, మహిత పాల్గొన్నారు.



ఉపాధిహామీ కూలీలకు రూ. 600 వేతనం ఇవ్వాలి

- 200 రోజులు పని దినాలు కల్పించాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఉపాధిహామీ కూలీలకు రూ. 600 వేతనం ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని లింగాల గ్రామంలో బుధవారం ఉపాధి కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని, కూలీలకు పనిముట్లు అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తక్షణమే వారికి పనిముట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రణపంగ వీరస్వామి, శ్రీకాంత్, మధు, ఇంజమూరి వెంకన్న, సుకన్య, గురువమ్మ, సైదమ్మ, పుల్లయ్య, కోటయ్య, సుక్కమ్మ, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-మునగాల

జాతీయ ఉపాధి హామీ పని పథకంలో పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి కార్మికులకు చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందా చంద్రయ్య డిమాండ్ చేశారు. బుధవారం గణపవరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు సంవత్సరంలో 250 రోజులు పని దినాలు కల్పించాలని సూచించారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రోజువారి వేతనం రూ. 600 ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీ య ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు బీ.ప్రమీల, సరిత, షేక్ సర్దార్, ఎస్.మహేష్, కే.గంగ, బీ. వెంకటయ్య, ధనమూర్తి, పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమ్మెలో భాగంగా వంటావార్పు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలం కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెలో భాగంగా బుధవారం వంటా వార్పు నిర్వహించి నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా జేపీఎస్ సంఘం మండల అధ్యక్షులు ధారావత్ రమేష్ మాట్లాడుతూ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, తమను వెంటనే క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు దివ్యభారతి, కార్యదర్శి సతీష్, సభ్యులు సోమయ్య, సంజయ్, శివ, రాజేష్, అజయ్, విజయ్, కృష్ణ వేణు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చదరంగం శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వేసవి సెలవులలో ఉచిత చదరంగం శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని చెస్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూఉదయం ఎనిమిది గంటల నుండి 10 గంటల వరకు 45వ వార్డులోని గండూరి జానకమ్మ రామస్వామి ఫ్రీ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌లో చదరంగంలో అనుభవజ్ఞులైన ట్రైనర్లచే శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ వేసవి సెలవుల్లో చిన్నారులు టీవీలకు,సెల్‌ఫోన్లకు బానిసకాకుండా ఈ చదరంగం శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి జగదీశ్‌రెడ్డి స్ఫూర్తితో వారికి చిన్నారులపై ఉన్న మక్కువతో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన చిన్నారులను జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు సిఫార్స్ చేస్తామన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్‌బెంచీలు ఏర్పాటు

తిరుమలగిరి:తిరుమలగిరి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజల సౌకర్యార్థం తహసీల్దార్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ సభ్యులు దాత కందుకూరి లక్ష్మయ్య సహకారంతో సిమెంట్‌బెంచీని తహసీల్దార్ రమణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తిరుమలగిరి పరిసర ప్రాంత ప్రజలకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అమోఘమన్నారు.క్లబ్ ఆధ్వర్యంలో కొన్ని కార్యక్రమాలకు తానుకూడా వెళ్లానన్నారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి తిరుమలగిరి తహసీల్దార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐతా శ్రీనివాస్, ట్రెజరర్ సురేష్‌కుమార్, కందుకూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజారోహణం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఘనంగా ధ్వజారోహణం నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలా చార్యులు యజ్ఞాచార్యులు హరిచరణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం స్వామివారికి విశేష ఆరాధనలు నిర్వహించారు.ధ్వజారోహణం తదుపరి యాగశాలలో అగ్ని ప్రతిష్ట మూలమంత్ర హోమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.సాయంత్రం భేరిపూజ, దేవతాహ్వానం, నిర్వహించి ఆలయ బలిహరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి,వికాస తరంగిణి అధ్యక్షులు టీఎస్‌వీ.సత్యనారాయణ, బజ్జూరి కృష్ణయ్య,గజ్జెల రవీందర్, మంజుల, సుభాషిని, జ్యోతి, జ్ఞానకుమారి, సరోజ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రాకుండా పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-కోదాడరూరల్



ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డు బోర్డర్ చెక్ పోస్టును ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో ఇతర రాష్ట్రాల నుండి జిల్లా లోపలికి ధాన్యం రాకుండా పటిష్ట నిఘా పెంచామన్నారు. పోలీస్, రెవెన్యూ వ్యవసాయ మార్కెట్, అలాగే వ్యవసాయ శాఖ సిబ్బందితో 24 గంటలు నిఘా ఉంచామని చెప్పారు. అన్ని చెక్ పోస్టులలో ఇతర రాష్ట్ర వాహనాల వే బిల్స్, వాహనాల పేపర్స్ తనిఖీలు చేసి ధాన్యం లోడ్‌తో ఉన్న వాహనాలు తిరిగి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. చెక్ పోస్ట్ రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం పండించిన రైతులు ఎక్కడ కూడా అధైర్య పడొద్దని, ప్రతి గింజంను కొనుగోలు చేస్తామని తెలుపుతూ ఇప్పటికే అన్ని కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులలో దిగుమతి చేయిస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట ఆర్డీఓ కిషోర్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన గోడౌన్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో నేడు సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం సహకార సంఘం డైరెక్టర్లు, చైర్మెన్‌ను, ఎమ్మెల్యే సన్మానించారు. ఆ సంఘ చైర్మెన్ బూరే రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సహకేంద్ర బ్యాంకు సీఈఓ మదనమోహన్, సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డి, ఎంపీపీ, డీసీసీబీ డైరెక్టర్ వేమూరి రంగాచారి, జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, యంపీటీసీ ముడెం గోపిరెడ్డి, బొంతగాని శ్రీనివాస్‌గౌడ్, బ్యాంకు మేనేజర్ అందె సతీష్, సూపర్వైజర్లు ముత్తినేని స్వప్న, ఉల్లెందుల రామకృష్ణ, చీపూరి లింగయ్య , సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల సేవలు అమోఘం

- లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల



లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల సేవల అమోఘమని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు అన్నారు. బుధవారం నేరేడుచర్లలో అధికారిక సందర్శనలో భాగంగా నేరేడుచర్ల లయన్స్‌క్లబ్‌ను సందర్శించారు.పలు సేవా కార్యక్రమాలు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మొదటగా పెంచికల్ దిన్న గ్రామంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణాకేంద్రాన్ని సందర్శించి 30 మంది పేద మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం క్లబ్ చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు. వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం నేరేడుచర్ల నందు పర్యావరణ హితమైన జూట్ బ్యాగులు పంపిణీ చేసి పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు.తదనంతరం పేద మహిళలు భర్తలను కోల్పోయి కుటుంబ భారం మోస్తున్న ఇద్దరికి,క్లబ్ పూర్వాధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి సౌజన్యంతో కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.పేద అనాథవృద్ధ మహిళలకు బియ్యం సరుకులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా నిర్వహి ంచిన సమావేశంలో మాట్లాడుతూ అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా 214 దేశాల్లో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్ని వివరించారు. పేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరికి సంతృప్తినిచ్చే అంశమన్నారు.లయనిజంలో చేరి సేవలందించాలని సూచించారు. క్లబ్‌లో చేరిన నూతన లయన్ సభ్యులు 10 మందికి లయన్స్ సభ్యత్వం ఇచ్చారు.సమాజ సేవలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ముందుందని కొనియాడారు .ఇంటర్నేషనల్ మైల్ స్టోన్ అవార్డు పొందిన లయన్స్ క్లబ్ నేరేడుచర్లను అధ్యక్షుడు ఎడవల్లి సత్యనారాయణరెడ్డి మరియు సభ్యులను అభినందించారు. గత 2022- 23 జోన్ చైర్మెన్ బట్టు మధుకు బెస్ట్ జోన్ చైర్మెన్ అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ కేబినేట్ సభ్యులు జెల్లా దశరథ, పూర్వాధ్యక్షులు కొణతం సీతారాంరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, బట్టుమధు, రాచకొండఅంజయ్య, కందిబండ శ్రీనివాసరావు, బాలెన సైదులు, ప్రధానకార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామస్వామి ,ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జేపీఎస్‌లు చేపట్టిన సమ్మె బుధవారం ఆరోరోజుకు చేరుకుంది. ఈ సీఐటీయూ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శుల సమ్మె విరమించేసే వరకు వారు చేసే పోరాటంలో సీఐటీయూ రోజువారిగా పాల్గొని వారి సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవారం వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెటలది పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు నాగలక్ష్మి, జీవిత, కావ్య, కవిత, వెంకటనారాయణ, ప్రభాకర్ బాలరాజు, సైదులు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : జూనియర్ కార్యదర్శులకు సీఐటీయూ అండగా ఉంటుందని అసంఘం మండలకన్వీనర్ సయ్యద్ రన్ మియా అన్నారు. బుధవారం సమ్మెచేస్తున్న వారికీ మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యదర్శులు తమహక్కులకు చేస్తున్న సమ్మె తోనైనా ప్రభుత్వం దిగిరావాలన్నారు.6వ రోజు సమ్మె లో మండల కార్యదర్శుల అధ్యక్షులు బండారు చంటి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, రాజా, నాగరాజు, నరేష్, విజయ, కవిత, నారమ్మ, సరిత, నాగిరెడ్డి, మహేష్, అంజన్, చిన్న సైదులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మె బుధవారం నాటికి ఆరోరోజుకు చేరుకుంది.చివ్వెంల మండలానికి సంబంధించిన గ్రామపంచాయతీ సిబ్బంది సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు కొప్పుల బక్కయ్య ,అశోక్ ,మధు,రజిని,రమణ,శ్రీకాంత్, సైదులు,బాబు గ్రామపంచాయతీ సిబ్బంది మండల అధ్యక్షులు సాగర్, కృష్ణ,రాంబాబు,జానయ్య,వీరమ్మ, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు..

ఆత్మకూరుఎస్ : మండలంలోనిఎంపీడీఓ కార్యాలయం ముందు చేపట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉమారాణి, అనూష, హరికృష్ణ, లింగయ్య, రమణ, దీప్తి, ఫరీనబేగం,నాగరాజు, సుల్తానా, వేణు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని,జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆరవ రోజు కొనసాగింది.దుర్గామాత అవతారంలో పంచాయతీ కార్యదర్శులు వినూత్నరీతిలో నిరసన తెలిపారు.అనంతరం వంటావార్పు కార్యక్రమం ద్వారా నిరసన వ్యక్తం చేసి,కార్యదర్శులు అందరూ అక్కడే భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు నోముల జగదీష్, ఉపాధ్యక్షురాలు ఎనగందుల వెంకటలక్ష్మి, ట్రెజరరీ బరపటి కృష్ణ ,శేఖర్, నజీర్ ,శ్రీధర్, నవీన్ ,సురేష్ ,రమేష్ ,దత్తు ,శ్రీకాంత్ రెడ్డి, భీమారెడ్డి, మహేందర్, జ్యోతి, శ్వేత ,వరలక్ష్మి ,చైతన్య తదితరులు పాల్గొన్నారు.



వీవోఏల సమస్యలను పరిష్కరించాలి

నేరేడుచర్ల:వీఓఏల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా. రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆయన నేరేడుచర్లలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా వీవోఏల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 17 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.వారిని వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగం పర్మనెంట్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, చనిపోయిన వీఓఏల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.వారికి కుటుంబ భద్రత కల్పించాలని, వారి న్యాయమైన కోర్కెలు పరిష్కరించే వరకు తమ సంఘం పక్షాన పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సీఐటీయూ నాయకులు కోదాటి సైదులు, గుర్రం. ఏసు తదితరులు పాల్గొన్నారు.

గంగ దేవమ్మ జాతరను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం



ఈనెల 14న మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో గంగ దేవమ్మ జాతరను విజయవంతం చేయాలని యాదవ సంఘం అధ్యక్షుడు మైదం నారాయణ యాదవ్ అన్నారు. బుధవారం గ్రామంలో ఉన్న గంగ దేవమ్మ జాతరను పురస్కరించుకొని ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి బిందెలను ప్రధానం చేశారు. అనంతరం యాదవ సంఘం అధ్యక్షుడు మైదాం నారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గంగ దేవమ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భక్తులు ఇదే ఆహ్వానంగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవులు ఉప్పుల లింగయ్య, వెంకన్న, ఉప్పుల సైదులు, రెడ్డిపోయిన గణేశు, తదితరులు పాల్గొన్నారు.



మహాజనుల రాజ్యాధికారమే మందకృష్ణ లక్ష్యం

నవతెలంగాణ-చివ్వెంల

మహాజనుల రాజ్యాధికారమే మందకృష్ణ మాదిగ లక్ష్యమని మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి అన్నారు. మహాజన సోషలిస్ట్ పార్టీ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు (మిషన్ 50 రోజులు) కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అక్కలదేవిగూడెంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కొంగల ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కొంగల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కొంగల వినోద్,ప్రధాన కార్యదర్శిగా పడిశాల అనిల్,సహాయ కార్యదర్శిగా కొంగల వీరబాబు , ప్రచార కార్యదర్శిగా కొంగల రవి ఎన్నికయ్యారు.జాతి కోసం మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ప్రయాణిస్తామని ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు బొడ్డు విజయ్ కుమార్,ఎమ్మార్పీఎస్ (ఎంఈఎఫ్) నాయకులు,కొంగల రామలింగయ్య, కొంగల సతీష్,మల్లయ్య వీరయ్య,శేఖర్, వీరబాబు,సురేష్, సైదులు, సాయి, జానయ్య తదితరులు పాల్గొన్నారు...



స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన మంత్రి వెంకటేష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించాడు.అతనితో ఏపూర్ గ్రామంలో 2005బి 2006 సంవత్సరాలలో పదవ తరగతి చదివిన మిత్రులు వెంకటేష్ కుటుంబానికి ఆర్థికసహాయాన్ని మంగళవారం సాయంత్రం అందజేశారు.వెంకటేష్ కుమార్తె శ్రీ తేజ పేరు మీద పోస్టాఫీసులో రూ.49 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి 11 వేల రూపాయలను సుకన్య సమృద్ధి యోజన పథకంలో జమచేశారు.అందుకు సంబంధించిన పత్రాలను మృతుని భార్య హరిత, కుమార్తె శ్రీతేజకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరి నాగరాజు గోదల లింగయ్య, వరికుప్పల సైదులు, మండాది కరుణ, గుండ్లపల్లి బాలకృష్ణ ,షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం

నవతెలంగాణ-తుంగతుర్తి

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని,అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన సూదిని విజయలక్ష్మి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 24 వేల రూపాయల చెక్కును అందజేసి మాట్లాడారు.ఈ మేరకు సీఎం కేసీఆర్ నిరుపేదల పక్షపాతి అని, పేదల సంక్షేమానికి, అనేక పథకాలు అమలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పోలేపాక వరమేష్ ,పోలెపాక రవి,లబ్ధిదారుడు సూదిని మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మామిళ్ళగూడెంలో ఘనంగా మేడే ఉత్సవాలు

నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో మేడే ఉత్సవాలను ఘనంగా బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముల్యారు గోపాల్‌రెడ్డి, ఎస్‌కె.జాన్‌బీ, కొరివి వీరేందర్, కె.వెంకట్‌రెడ్డి, ఎండి. జానీ, ఎస్.వెంకట్‌రెడ్డి, చారి పాల్గొన్నారు.

అదేవిధంగా చికాగో అమరవీరుల స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ(ఎం) నడిగూడెం మండలం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పిలుపునిచ్చారు.బుధవారం మండలపరిధిలోని బృందావనపురం గోపాలపురం గ్రామాల్లో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్,మండల కమిటీ సభ్యుడు బొడ్డు వెంకటనారాయణ, శాఖ కార్యదర్శి కాసాని రాంబాబు,జమ్మి ఎల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు కోరుట్ల వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు నోసిన అంజి,ప్రవీణ్, సతీష్ ,దినేష్, వీరబాబు, లింగయ్య,రాకేష్, వేణు, వెంకన్న, నగేష్ పాల్గొన్నారు.

ఇసుక లారీ బోల్తా

నవతెలంగాణ-నాగారం

మండల కేంద్రంలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుండి వస్తున్న ఇసుక లోడు లారీ నర్సింహుల గూడెం గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో బోల్తా పడింది. లారీ డ్రైవర్ మద్యం సేవించి నడపడం వలనే బోల్తా పడిందని స్థానికులు ఆరోపించారు. అసలే సింగిల్ రోడ్ కావడం, ఇలా తప్ప తాగి డ్రైవర్‌లు లారీలు నడపడం వల్ల ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
గురువారం 04 మే 2023

కారులో చెలరేగిన మంటలు

తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-అడ్డగుడూర్

మోత్కూర్ నుండి బీజేపీ అడ్డగూడూర్ మండల అధ్యక్షులు కడియం సోమన్న కారులో వస్తుండగా మర్రిగడ్డ సమీపంలోనికి రాగానే కడియం సోమన్న ప్రయాణిస్తున్న కారు షార్ట్ సర్క్యూట్ కావడంతో కారులో మంటలు చెలరేగాయి. మంటల నుండి బయట పడిన సోమన్నకు ఎలాంటి ప్రమాదం సంభ వించలేదు. దీంతో ఆ పార్టీ నాయకు లంతా ఊపిరి పీల్చుకున్నారు.



హనుమాపురంలో 'కంటివెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో బుధవారం కంటివెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డి, వైస్ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ అముదాల రమేష్, కంటి వెలుగు వైద్య అధికారి డాక్టర్ కాంచన క్యాంపు కోఆర్డినేటర్ సురేష్ కుమార్,సునంధ, సంతోష, అనిత ఐలమ్మ, జానకి, ప్రమీల, పాల్గొన్నారు.



రెండో విడత గొర్రెల పంపిణీకి సంసిద్ధం

నవతెలంగాణ-ఆలేరురూరల్

తొందర్లోనే గొర్రెల పెంపకదారుల అభివృద్ధి పథకంలోని లబ్దిదారులకు రెండో విడతల గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్‌రావు,డాక్టర్ చైతన్య ,నవీన్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని గౌడ భవనంలో వివిధ గ్రామాల లబ్దిదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండో విడతలో ఒక లక్షా 25 వేల నుండి 1,75,000 గొర్రెలను పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మంతపురిసర్పంచ్ లావణ్య, గొర్రెలపెంపకందారుల అధ్యక్షులు జల్లి నర్సింహులు, వివిధ గ్రామాల అధ్యక్షులు రాములు, ఎల్లారి,చంద్రయ్య, బీరయ్య,ఆత్మకూరు డాక్టర్ గిరి,సిబ్బంది నర్సింహ, స్వామి, రమ, శ్రావణ్ పాల్గొన్నారు.



కొలనుపాకలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్‌హోప్ ఆధ్వర్యంలో గడి ఆవరణలో బుధవారం ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడారు.గ్రామ ప్రజలు ఉచితంగా రక్తపరీక్షలు, బీపీ, షుగర్, కంటి, దంతపరీక్షలు చేయించు కోవాలన్నారు.అదేవిధంగా ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు దేవదానం జాన్‌పాల్, సిలిపాక, ఆనందం, ఉపసర్పంచ్ మామిడాల అనిత అంజయ్య పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె మల్లేశ్,డాక్టర్లు, సిబ్బంది,ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ'కథనానికి స్పందన

కల్వర్టు పోయించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఏప్రిల్ 28న 'నవతెలంగాణ' పత్రికలో వెలువడిన ప్రాణాలు పోతే గాని స్పందించరా అనే కథనానికి అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే కల్వర్టు మీద మట్టి పోయించారు .ప్రమాదకరంగా ఉన్న గుంతలు పూడ్చారు సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు సంతోషపడ్డారు. అందుకు సహకరించిన నవతెలంగాణ విలేఖరికి శాలువాతో ఘనంగా సన్మానించారు.



ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే సహించం

నవతెలంగాణ-ఆలేరు రూరల్

ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని అవమానిస్తే సహించేది లేదని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్ మండిపడ్డారు. బుధవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ప్రభుత్వవిప్ సునీత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వారిపై అసత్యఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కరిక మల్లేష్, మండలనాయకులు పరిధి సంతోష్, పార్టీ కార్యకర్తలు రాజు, పాండు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకరించడం అభినందనీయం

నవతెలంగాణ-బీబీనగర్

ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకరించడం అభినందనీయమని ఎంపీపీ ఎరుకల సుధాకర్‌గౌడ్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని మక్తానంతరం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఆవరణలో శ్రీ దుర్గా ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సుమారు రూ.26 లక్షలతో నిర్మించిన రెండు తరగతిగదులు, స్టాఫ్ రూమ్, ప్రధానోపాధ్యాయుల గదులను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎస్‌వీ.రామరాజు, సర్పంచ్ పసులాది లావణ్య శ్రీనివాస్, జహీర్, రమేష్ కుమార్, జితేందర్, సింగ్, ముకుంద, వినిత్, ఆదర్శ్, విద్యా కమిటీ చైర్మెన్ వెంకటేష్, ఉపసర్పంచ్ బసవయ్య, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నీరా కేఫ్ ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో టూరిజం, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నీరా కేఫ్ ప్రారంభోత్సవంలో పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా జరగగా, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ హాజరయ్యారు.సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.నీరాతో కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మంత్రితో కలిసి వివరించారు.ఈ కార్యక్రమంలో స్వామి గౌడ్ పాల్గొన్నారు.



తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

- ప్రాజెక్టుల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రభుత్వం
- ముంపు బాధితులకు 2013 భూ సేకరణ చట్టప్రకారం న్యాయం చేయాలి
- ఔటర్ రింగు రోడ్డు లీజ్‌పై కేటీఆర్ సమాధానం చెప్పాలి
- సీఎల్పీ నేత బట్టి విక్రమార్క

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో రూ.లక్ష కోట్లు దోపిడీ చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తుందని కాంగ్రెస్ అసెంబ్లీ ఫ్లోర్‌లీడర్ బట్టి విక్రమార్క అన్నారు.బుధవారం పీపుల్ మార్చ్ పాదయాత్ర జిల్లాకేంద్రానికి చేరుకుంది.అనంతరం ఆయన ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.యూపీఏ ప్రభుత్వ హయాంలో పార్లమెంట్‌లో రైతుల కోసం తీసుకువచ్చిన 2013 భూ సేకరణ చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.బస్వాపురం రిజర్వాయర్‌లో1100 ఎకరాల భూమికి కేవలం 400 ఎకరాలకే డబ్బులు ఇచ్చారని, ప్రాజెక్టులో సర్వం కోల్పోయిన వారికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వం వారిని అన్యాయంగా పోలీసుల చేత నిర్బంధించి పనులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక రాజులాగా, నియంతలాగా పరిపాలన సాగిస్తూ, ప్రజల నుంచి రాక్షసంగా భూములు లాక్కుంటుందని ఆరోపించారు. ప్రజలు భూములు పోతుంటే కొట్లాడలేక వారి పోరుబడలేక తీవ్రంగా ఇబ్బందులు చాలా అవస్థలు పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఎకరం రూ.50లక్షల నుంచి రూ.60 లక్షలు ఉందని చెప్పిన సీఎం, ఆయన చెప్పిన ప్రకారం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి ఎకరానికి మూడింతలు అనగా రూ.1.50 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకారమైన తిమ్మాపురం గ్రామస్తులు తమ భూములతో పాటు గ్రామాన్ని కోల్పోతున్నందున వారికి యధావిధిగా ఊరుని నిర్మించి ఇవ్వాలని, ఆ ఊరిలో బడి , గుడి, అంగన్వాడీ కేంద్రాలు నిర్మించి ఇవ్వాలన్నారు.చేతి వృత్తిదారులకు చట్టప్రకారం న్యాయం చేయాలన్నారు. ధరణి పోర్టల్ సమస్య వలన తిమ్మాపురం గ్రామంలో వందల ఏండ్లుగా కబ్జాలో ఉన్న వారికి డబ్బులు ఇవ్వకుండా రెవిన్యూ అధికారులు దళారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వారికి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామన్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు రాష్ట్రానికి మణిహారం అని అలాంటి రోడ్డును 30 ఏండ్ల పాటు లీజ్‌కు ఇవ్వడాన్ని దుర్మా దుర్మార్గమైన చర్యంగా వర్ణిస్తూ, వెంటనే లీజును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై కోర్టులో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.లీజ్ విషయమై మంత్రి కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పాదయాత్రలో ప్రజలు ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తున్నట్టు తెలిపారు. ప్రజలు పాదయాత్రకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరగాలంటే ఇందిరామ్మ రాజ్యం రావాలని దొరల పాలన పోవాలని నినాదాలు చేస్తున్నారన్నారు. బీజేపీ,బీ ఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, పార్లమెంటు బిల్లులు పాస్ చేసినప్పుడు టిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలో పనిచేస్తుందన్న ప్రధానమంత్రి మోడీ, భారత హోం శాఖ మంత్రి అమిత్‌షా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, వీరి రహస్య ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌గౌడ్, టీపీసీసీ సభ్యులు తంగెలపల్లి రవికుమార్, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్‌రాజు, మండల అధ్యక్షులు కోట పెద్దస్వామి, బీసుకుంట్ల సత్యనారాయణ, గ్రామసర్పంచ్ పినం లతరాజు, మాజీ ఎంపీటీసీ జిన్న మల్లేశం, వాకిటి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల అనురాధ నందు, పాక వెంకటేష్‌యాదవ్, చుక్కస్వామి, ఎడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

- నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల నాలుగేండ్ల ప్రొబేషనరీ కాలం ముగిసినందున వీరందర్ని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం భువనగిరి జిల్లాకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ



కార్యదర్శులు,అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం, క్రమబద్ధీకరణ కోసం రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న శాంతియుత నిరవధిక ఆరు రోజుల సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘంల జిల్లా కమిటీల తరుపున సమ్మె శిబిరాన్ని సందర్శించి, సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పంచాయతీరాజ్ విభాగం పనులతో పాటు ఇతర శాఖల విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వానికి పేరు తెస్తున్న పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా ఉండడం తగదన్నారు.రాజ్యాంగబద్ధంగా ఏర్పడ్డ స్థానిక సంస్థల పరిపాలన బాధ్యతల్లో ఏమాత్రం తేడా లేకున్నా గ్రేడ్ 4 వారికి, జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు వేతనంలో భారీ తేడా ఉందన్నారు.సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిస్తే రాష్ట్ర ప్రభుత్వమే తేడాలు చూపిస్తూ వివక్ష ప్రదర్శించడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరారు. గడిచిన నాలుగేండ్ల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా పరిగణించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్ ప్రకటించాలని, 317 జీవో వల్ల నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో 43 రకాల పనులు చేస్తూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు ఉత్తమ అవార్డులు రావడానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకంగా ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు అన్నంపట్ల కృష్ణ, సందెల రాజేష్, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆరే రాజు,పంచాయతీ కార్యదర్శులు ఎ.శేఖర్, డి.లోకేష్, కె.అనిల్, బి.వెంకట్, ఉమారాణి, మంజుల, సాజిదా, కవిత, ఆమని, స్వాతి, పరమేష్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, శ్రీకాంత్, నర్సింహ, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గంలో ముగిసిన బట్టి విక్రమార్క పాదయాత్ర

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్టలో నాలుగో రోజు బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహించారు.బుధవారం ఉదయం పాదయాత్ర చేస్తూ యాదాద్రి కొండపైకి వెళ్లి కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బట్టి విక్రమార్కకు ప్రత్యేక ఆశీర్వచనం చేశారు.అనంతరం గుట్ట కింద ఆటో కార్మికుల దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకొని సమస్యలపై మాట్లాడారు.అనంతరం పాతగుట్ట, గొల్లగుడిసెలు, దాతర్‌పల్లి మీదుగా బస్వాపూర్ జలాశయం ముంపునకు గురవుతున్న లప్పునాయక్‌తండా వాసులు గత నెల రోజులుగా చేస్తున్న నిరసన దీక్షకు మద్దతు తెలిపారు. బస్వాపూర్ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.భట్టి విక్రమార్కతో వారి సమస్యలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య వివరించారు.ఈ సమస్యపై ప్రభుత్వ



ప్రధాన కార్యదర్శి కి లేఖ రాస్తామని నిర్వాసితులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే నగేష్, ఎంపీపీ చీర శ్రీశైలం, పట్టణ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



నేలరాలిన ఎర్రమందారం

- సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు

నవతెలంగాణ-ఆలేరురూరల్

భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేసిన ఘనత కర్రె మల్లయ్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు.బుధవారం మండలంలోని మంతపురి గ్రామంలో అమరజీవి కర్రె మల్లయ్య పార్థివదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు గ్రామంలో ఎర్రమందారం రాలిపోవడం ఆ పార్టీకి తీరని లోటన్నారు.మల్లయ్య నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ఉద్యమాలు నడిపారు బతికినంత కాలం ఎర్రజెండా నీడలో ఉండి నేల రాలడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, పార్టీ సీనియర్ నాయకుడు అయిలి సత్తయ్య,పేరపురాములు, మాజీ సర్పంచులు ఎల్లయ్య, శ్రీనివాస్, శంకర్, రవి, కుటుంబసభ్యులు శ్రీను, సత్యం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఒకరు మృతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

విద్యుద్ఘాతంతో ఒకరు మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని పెంచికల్‌పహాడ్ మాదిరే రామ కృష్ణాపురంలో బుధవారం చోటుచేసుకుంది.రూరల్ ఎస్సై హెచ్.రాఘవేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. రామకృష్ణాపురంకు చెందిన సుబ్బురు బీరప్ప కుమారులు సుబ్బురు రాజు, అతని తమ్ముడు ఆంజనేయులు (33) ఇద్దరు వ్యవసాయపనులు చేస్తుంటారు. కాగా అతని పెద్దకొడుకు పశువులతో పాలు పితికే పని చేస్తుండగా అతని చిన్నకొడుకు ఆంజనేయులు పొలంలోకి వరద నీరు రాకుండా అడ్డుకున్నాడు. ఆ తర్వాత రాత్రి సర్వీస్ కరెంట్ వైరు తెగిపడి పోవడంతో చిన్న కుమారుడు ఆంజనేయులు విద్యుద్ఘాతానికి గురయ్యాడు. ఆంజనేయులు కేకలు వేయడంతో పెద్ద కుమారుడు రాజు అతన్ని రక్షించేందుకు వెళ్లాడు. ఈక్రమంలో రాజు కూడా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. రాజు అరుపులతో అతని కోడలు సంఘటనా స్థలానికి వచ్చి కర్రలు, చీరలతో తీగను తొలగించింది. అనంతరం ఇద్దర్ని చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియాస్పత్రిలో చేర్చారు.పరిస్థితి విషమించి చిన్న కుమారుడు ఆంజనేయులు మృతి చెందాడు.మృతుని తండ్రి బీరప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కులవృత్తులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు తగ్గిన ప్రాధాన్యత కల్పిస్తుందని గొర్రెలు పెంపకందారుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నర్సింహులు అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం గొర్ల పెంపకందార్లకు అవగాహనా సదస్సు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గౌడ ఫంక్షన్ హాల్ ఆవరణలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపకానికి 11 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించారని తెలియజేశారు. గ్రామాలలో ఉపాధి దొరకక కులవృత్తుల అంతరించిపోతున్న తరుణంలో గొర్ల పంపిణీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. మండల వెటర్నరీ డాక్టర్ చైతన్య మాట్లాడుతూ మండలవ్యాప్తంగా రెండవ విడత లబ్దిదారులు 1542 మంది ఉన్నారన్నారు.14 గ్రామాల్లో త్వరలోనే గొర్రెల పంపిణీ కార్యక్రమం పూర్తవుతుందని చెప్పారు. డాక్టర్ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ గొర్రెల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పెంపకందారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ పశు వైద్యాధికారి డాక్టర్ గిరిస్వామి, గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షులు ఏలూరు చంద్రయ్య,మంతపూర్ సర్పంచ్ లావణ్య, కడకంచి బీరయ్య, వప్పరి రవి,మంద గంగేష్, పేరు రేపు సత్తయ్య , జూకంటి శంకర్,మహిళా సాయి మల్లయ్య, జి రాములు, దాదాపు 200 మంది గొర్ల పెంపకం, లబ్దిదారులు హాజరయ్యారు.

మహిళా ఎమ్మెల్యేను అవమానించడం సరికాదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి.సునీత మహేందర్‌రెడ్డిని మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా అవమానించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలను అవమా నించినట్లేనని ఆలేరు పురపాలక సంఘం వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్ అన్నారు.బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.గత పాలకులకు దీటుగా, మహిళా శాసన సభ్యురాలిగా, పనిచేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో భారత దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చెందుతూ ఉంటే విమర్శలు చేయడం తగదన్నారు.నిరుపేద ప్రజల కోసం సంక్షేమ పతకాలను ప్రవేశ పెట్టిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. గతంలో ఆలేరు ప్రాంతం కరువు ప్రాంతంగా ఉండేదన్నారు.నేడు పంట పొలాలతో సస్యశ్యామలంగా మారిందన్నారు.గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హయాంలోనే ఆలేరు పట్టణాభివృద్ధి జరిగిందన్నారు. గొంగిడి సునీత జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

నీరా కేఫ్ ప్రారంభం, గౌడ బీమా అమలుపట్ల హర్షం వ్యక్తం

నవతెలంగాణ-నూతనకల్

తెలుగు రాష్ట్రాలలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో సీఎం కేసీఆర్ నీరా కేఫ్ ప్రారంభం, గౌడ బీమా అమలు పట్ల గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.గౌడ కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అందులో భాగంగానే గౌడబీమా కార్యక్రమాన్ని ప్రకటించి గౌడలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాదబీమా ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.గత పాలకులు వల్ల గౌడల జీవన విధానం దుర్భరంగా ఉండేదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.రానున్నకాలంలో గౌడబంధును కూడా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.



ఫొటోగ్రాఫర్‌కు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రంలో పట్టణానికి చెందిన బన్నీ ఫొటో స్టూడియో యాజమాని ఫొటో, వీడియోగ్రాఫర్ కాసులబాద హరిబాబుకు ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ చికిత్స చేయించుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా హరిబాబును ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ మండలఅధ్యక్షులు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.అసోసియేషన్ తరపున రూ.10500 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు తునికి దశరథ, ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ మండఅధ్యక్షుడు ఆకుబత్తిని ప్రభాకర్, ఉపాధ్యక్షులు గుండు మధుసూదన్, శనిగరం శ్రీనివాస్, ఇప్పకాయల ప్రభాకర్, వెంగల్ దాసు శ్రీకాంత్, రాయపురం శ్రీనివాస్, రాయపురం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గుట్టలో జానపద కళాకారుల 24 గంటల నాద నిరాజనం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలో నరసింహ జయంతి సందర్భంగా తొలిసారి తిరుపతి అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయ శంకరస్వామి ప్రేరణతో 24 గంటల పాటు అఖండ హరినామ సంగీత సంకీర్తనగానం నిర్వహించారు.బుధవారం ఉదయం 11 గంటలకు మొదలైన భగవాన్ నామ అఖండ గానం గురువారం ఉదయం 10 గంటల వరకు భక్తి పారవశ్యంతో కొనసాగింది.అఖండ నరసింహ సంకీర్తన అత్యంత విలక్షణమైన ఆధ్యాత్మిక కార్యక్రమం,అనిఆలయ ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీనరసింహ చార్యులు అన్నారు.ఆలయ డిప్యూటీ ఇఓ కృష్ణ ఏఈఓ శ్రవణ్ లు నాదనీరాజనా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి బుచ్చిదాసు ఆశ్రమ అధిపతి శివానంద స్వామి ,జానపద వృత్తి కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు అనూహ్యారెడ్డి ,చినుకు కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు మూర్తి ,సంఘం అధ్యక్షుడు వినోద్ ,ప్రధాన కార్యదర్శి భాస్కర్ ,జై భారత్ వెంకన్న ,భక్త రామదాసు మునిమనవడు కంచర్ల శ్రీనివాస్,బ్రాహ్మణ శ్రీనాధుని తరం వారసులు కావూరి శ్రీనివాస్‌శర్మ,అన్నదాన సత్రం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం పోరాటం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

విద్యా,వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆ సంఘం మాజీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెంకృష్ణ అన్నారు.ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని యాదగిరిగుట్ట మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ఆజాద్ ,అల్లూరి సీతారామరాజు ,ఆశయ సాధన కోసం 1959లో సంఘం ఆవిర్భావించిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్,సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి శ్రీధర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,సిపిఐ మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, ఏఐవైఎఫ్ అధ్యక్షుడు కంబాల వెంకటేష్, నాయకులు పేరబోయిన బంగారు, అనంతుల నర్సింహ, పాకాలపాటి రాజు,శెట్టి నర్సింహ, బండ రామచందర్ ,గోపగానిరాజు, కంబాల రాజు, సంగి అరవింద్, కోలా హరీష్, తోటకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



8న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంప్యూటర్ టెస్ట్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంప్యూటర్ టెస్ట్ రిక్రూట్మెంట్ పరీక్షను ఈనెల 8న తేదీన నిర్వహించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.బుధవారం కలెక్టర్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కంప్యూటర్ టెస్ట్ రిక్రూమెంట్‌పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి12.30 వరకు, మధ్యాహ్నం 2.30 వరకు, సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించామన్నారు.విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు.జిల్లా వైద్యాధిక శాఖ అధికారులు పరీక్ష కేంద్రం వద్ద ఉదయం ఏడు గంటలకు సాయంత్రం 6:00 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి, డాక్టర్లుఅందుబాటులో సూచించారు. విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ దేశముఖ్, సూపరింటెండెంట్‌గా పోచంపల్లిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు.పరీక్ష నిర్వహణ సెట్టింగ్స్ స్క్వాడ్ విధులు నిర్వహించవలసిందిగా డి సెక్షన్ ఆదేశాలు జారీ చేశారు. మే 8వ తేదీన ఉదయం ఏడు గంటలకు సాయంత్రం 6:00 వరకు పరీక్ష కేంద్రంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి శాంతి భద్రతలను పాఠం కాలకుండా చూడాలని పోలీస్ అధికారులను కోరారు. పరీక్షాకేంద్రం నిర్వహణలో తాగునీరు , మహిళలను తనిఖీ చేసేటప్పుడు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పరీక్ష హాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్షా సమయానికి ముందుగా 30 నిమిషాల ముందు చేరుకోవాలని కోరారు.

అప్రకటిత కరెంటు కోతతో ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలంలో అప్రకటిత కరెంటు కోతలతో మండల ప్రజలు గత మూడు రోజులుగా నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు మాత్రం సబ్ స్టేషన్‌లో రిపేర్ ఏర్పడిందని, మండలానికి కరెంటు సప్లై వచ్చే 33 కేవీ లైన్ కింద చెట్లు కొడుతున్నామని సమాధానం ఇస్తున్నారు. కానీ వాస్తవానికి కొండమల్లేపల్లి నుండి మర్రిగూడ నుండి నాంపల్లికి 33 కేవీ కరెంటు లైన్‌లు రెండు వైపులా నుండి ఉన్నాయి. కరెంటు సప్లై మాత్రం ఏదైనా ఒక వైపు నుండి మాత్రమే నాంపల్లి మండలానికి సప్లై అవుతుంది. అయితే కొండమల్లెపల్లి నుండి కరెంటు సప్లై ఉన్నప్పుడు మర్రిగూడ లైన్ వైపు చెట్లు కొట్టడం, మర్రిగూడ నుండి నాంపల్లికి కరెంటు సప్లై అవుతున్నప్పుడు కొండమల్లేపల్లి లైన్ కింద చెట్లు కొట్టించే కార్యక్రమం పెట్టుకుని కరెంటు సప్లైకి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చు. అసలు కొండమల్లేపల్లి, మర్రిగూడ రెండోవైపుల నుండి 33 కేవీ లైన్ నాంపల్లికి తీసుకురావడానికి గల ప్రధాన ఉద్దేశం ఏదైనా ఒక వైపు నుండి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే మరొకవైపు నుండి కరెంటు సప్లై చేయడానికి ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని మరిచి అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎవరు ఇబ్బంది పడితే మాకేంది అన్నట్లుగా రెండు వైపులా ఒకేసారి చెట్లు కొట్టిస్తున్నామని సమాధానం ఇస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి కరెంటు కోత విధించాలంటే ప్రచార సాధనాల ద్వారా ముందు రోజు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంటుంది. కానీ ఎలక్ట్రిసిటీ మండల అధికారులకు మాత్రం అవి ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.

బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టుపై వివక్ష

మునుగోడు :బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుపై ప్రభుత్వానికి వివక్షత ఎందుకని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రశ్నించారు. కృష్ణ నది నీటిలో తెలంగాణ వాటా తేల్చాలని నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి పరచాలని చర్లగూడెం రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 20న చౌటుప్పల్ లో ప్రారంభమైన పాదయాత్ర మునుగోడు మండలం సింగారం, రత్తుపల్లి, పులిపలుపుల, కల్వలపల్లి, గూడపూర్, కొరటికల్ గ్రామాల వరకు సాగింది. పాదయాత్ర బృందానికి ప్రజలు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. పులిపలుపులలో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడారు. బ్రాహ్మణ వెళ్ళాముల ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయి 100 కోట్ల నిధులు కేటాయిస్తే లక్ష ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుపై వివక్షత చూపుతూ నిధుల కేటాయింపులు వివక్షత చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ వెళ్ళాముల ప్రాజెక్టు ఎడమ కాలువను కిష్టాపురం చెరువు వరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్యాచారి, కే.శ్రీనివాస్, బీ.గాలయ్య, బొలుగూరి నరసింహ, జి.రామచంద్రం, వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, ఉప్పునూతల రమేష్, లక్ష్మారెడ్డి , వనం వెంకన్న, మాధగోని నరసింహ, మోకాళ్ళ పరమేష్, మహేష్, కాగితం వెంకన్న, పాండు జగన్, ఉదయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్న మిల్లర్లు

- మిల్లర్లకు, రైతులకు వాగ్వివాదం

కోదాడరూరల్:రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షం కారణంతో ఒకపక్క ఇబ్బందులు పడుతుంటే తరుగు పేరుతో రైతులను మరోపక్క మిల్లర్లు దోచుకుంటున్నారు.తమ్మర గ్రామ శివారులో ఉన్న ఓ మిల్లులో అనంతగిరి మండలం మొగలాయకోట గ్రామానికి చెందిన విక్రమ్ అను రైతు తాను పండించిన పంటను తీసుకొచ్చాడు.ఆ మిల్లు యాజమాన్యం మూడు కేజీల తరుగు ఇవ్వాలంటూ అనడంతో బాధపడుతూ ధాన్యం కొనుగోలుకేంద్రాల నుండి తీసుకువచ్చిన ధాన్యాన్ని ఏ విధంగా తరుగు తీస్తారని, నా ధాన్యం తడవలేదని, మంచిగా ఉన్న ధాన్యానికి ఏ విధంగా తరుగు తీస్తారని ప్రశ్నించాడు. గమనించిన మాజీ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంపటి మధు ఆ మిల్లు యాజమాన్యం రైతులపై వాగ్వివాదానికి దిగారు.అసలు మీ బండ్లు మొత్తం తీసుకుని వెళ్ళండంటూ అహంకారపూరితంగా మాట్లాడారు.మీకు రూల్స్ తెలుసా కేసీఆర్ ఏ రూల్స్ పెట్టాడో తెలుసా అని రైతులను భయభ్రాంతులకు గురి చేశారు.దీనిపై అధికారులు స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.



మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ కృష్ణ

- ఆటోలో మర్చిపోయిన రూ. లక్ష అందజేత

నవతెలంగాణ-నల్లగొండ

ఆటోలో ప్రయాణికులు మర్చిపోయిన లక్ష రూపాయల నగదును ఆటో డ్రైవర్ కృష్ణ తన మానవత్వంతో గంటల వ్యవధిలో ప్రయాణికులకు అందజేసిన సంఘటన



బుధవారం నల్లగొండలో జరిగింది. దీంతో టూ టౌన్ ఎస్ఐ సంపత్, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ రాష్ట్ర నిర్వాహకులు యానాల ప్రభాకర్‌రెడ్డి ఆటో యజమానిని అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని వివేకానంద నగర్‌లో ఆటో ఎక్కిన ప్రయాణికులు లక్ష రూపాయల సంచిని ఆటోలో మర్చిపోగా ఆటో డ్రైవర్ వాటిని గమనించి సురక్షితంగా ఉంచడమే కాకుండా గంటల వ్యవధిలోనే బాధితులకు అందజేశారణి చెప్పారు. నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ ఆదర్శప్రాయడున్నారు. ఇలాంటి వ్యక్తులు సమాజానికి అవసరం అన్నారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ నిజాయితీ ముచ్చటేసిందని చెప్పారు. డబ్బులు పోయాయనే ఆందోళన లో ఉన్న తమకు గంటల వ్యవధిలో డబ్బులు అందజేసి ఆటో డ్రైవర్ ఆశ్చర్యానికి గురి చేశారని అభినందన వ్యక్తం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ కృష్ణను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు జివి.రావు, తిరుమల్ రెడ్డి, పాముల అశోక్ , ప్రదీప్, హరిదీప్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, శివ నాగరాజు, నాగాంజలి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవన్‌లో బుధవారం ఐఎన్‌టీయూసీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్నగౌడ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగి ఉందన్నారు. పేదల కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామల శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, సీనియర్ కార్మిక సంఘం నాయకులు, సివిల్ సప్లై అమాలి యూనియన్ అధ్యక్షులు తోట లక్ష్మయ్య, తుమ్మల సైదులు, బిఎస్ఎన్ఎల్ నాయకులు జానయ్య, ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు పాశం రామరాజు, జక్కుల మల్లయ్య, బాచి, మంచి గిరిబాబు, కారింగుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అతిపెద్ద సంఘంగా పీఆర్టీయూ

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘం అని సంఘానికి వ్యక్తులు ముఖ్యం కాదు సంఘశ్రేయస్సే ముఖ్యమని ఆ సంఘం రాష్ట్ర అద్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లో ఉన్న లక్ష్మీ గార్డెన్‌లో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఫణికుమార్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసిన పీఆర్టీయూ ఉపాద్యాయ సంఘం చెక్కుచెదరలేదని, తమ సంఘం సభ్యులంతా తమ సంఘంతోనే ఉన్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు కొనసాగుతున్నాయని పీఆర్టీయూ రాష్ట్ర నేతలు స్పష్టం చేశారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు డీవీఎస్ ఫణి కుమార్‌ను నూతన అధ్యక్షునిగా సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాళం నారాయణరెడ్డి, గౌరవాధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాసులు, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు మంత్రవాది శ్రవణ్ కుమార్, పీఆర్టీయూ పత్రిక మాజీ సంపాదకులు గానూతల వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు గొర్రె సుదర్శన్ రెడ్డి, పీఆర్టీయూ పత్రిక రాష్ట్ర సంపాదకవర్గ సభ్యులు దీరావత్ నర్సింహ నాయక్, నాయకులు తరాల పరమేష్ , చిలుముల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని గజమాలతో, శాలువాలతో సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఆరో రోజుకు చేరిన పంచాయతీ కార్యదర్శులసమ్మె

నవతెలంగాణ-ఆలేరురూరల్

తెలంగాణ పంచాయతీ కార్యదర్శి చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెకు బుధవారం ఐఎఫ్‌టీయూ, పీవైఎల్ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, నాయకులు ఎలగందుల సిద్ధులు, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మాలోతు మోతిలాల్, నాయకులు సిద్దేశ్వర్, కుమారస్వామి, కళ్లెపు మధు, టంగుటూరు సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మెకు శర్బనాపురం గ్రామ ఉపసర్పంచుల సంఘం మండల ఉపాధ్యక్షులు గడ్డమీది నరేష్ మద్దతు తెలిపారు.బుధవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె ఆరోరోజూ కొనసాగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాహుల్‌రెడ్డి, మహేందర్ ,మల్లేష్, ఇందిరా, స్వప్న, మీనా,కనకరాజు, శ్రీకాంత్‌రెడ్డి, సర్వర్‌నాయక్, తిరుమలాచారి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె ం 6వరోజుకు చేరింది.సమ్మెలో భాగంగా నల్ల దుస్తులు ధరించి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం కారోబార్లు సమ్మెలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు బోయిన వెంకటేష్,మండల కమిటీ అధ్యక్షుడు కే.అమరేందర్,జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ మమత, బి.సుభాష్, జి.పాండు,గౌరవ అధ్యక్షులు కె.నరేష్, ఉపాధ్యక్షులు ఏ.లక్ష్మి,ఎస్.జ్యోతిర్మయి,జనరల్ సెక్రెటరీ ట. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్,గంగారాం, కన్వీనర్ శ్రీశైలం,ట్రెజరర్ సీహెచ్.సతీష్,మీడియా కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నార్కట్‌పల్లి :విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.ఎంజీ యూనివర్సిటీలో విశ్వవిద్యాలయ ఏడవ అకాడమిక్ సెనేట్ సమావేశం బుధవారం నిర్వహించారు.సమావేశంలో పలు అంశాలను ఎజెండాలో పొందుపరిచి ఆమోదం కొరకు సభ్యుల ముందు ఉంచారు. కరోనా కారణంగా పరీక్ష విధానములు తీసుకొని వచ్చిన మార్పులను సవరిస్తూ మరల పూర్వ విధానాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు.. వచ్చే విద్యా సంవత్సరంలో సైకాలజీ , అదనపు ఇంజనీరింగ్ సిఎస్సి కార్యక్రమాన్ని, డిప్లమో ఇన్‌యోగ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. రాబోవు విద్యా సంవత్సరం నుండి 30శాతం ఇంటర్నల్, 70శాతం ఎక్స్టర్నల్ మూల్యాంకన విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. యుజిసి విధానాల అనుగుణంగా పి హెచ్ డి పరిశోధనల విధానాలను అమలుచేస్తామన్నారు. నిబంధనలు ప్రకారం ఫీజులలో సైతం మార్పులు ఉంటాయన్నారు.అనంతరం ఈ మధ్యకాలంలో సమర్పించిన పరిశోధనల అంశాలపై చర్చించారు.అనంతరం ఈ విద్యా సంవత్సరానికి గాను 108 కోట్లకు బడ్జెట్ ప్రతిపాదనలుపంపామన్నారు.అనంతరం పీహెచ్డీ నియమ నిబంధనలలో, సూపర్వైజర్ల కేటాయింపు, అర్హత ఉన్న డిగ్రీ కళాశాల అధ్యాపకులకు సూపర్వైజింగ్ అవకాశాలు, గైడ్ యొక్క మార్పు, ప్లేగరిజం, పరిశోధన కాలంలో సమర్పించాల్సిన పరిశోధన పత్రాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓ ఎస్ డి ఆచార్య అల్వాల రవి, పూర్వ ఉపకులపతి ఆచార్య గంగాధర్, పాలకమండలి సభ్యులు బోయపల్లి కృష్ణారెడ్డి, డాక్టర్ అంజిరెడ్డి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఆకుల రవి, డాక్టర్ ఘనశ్యాం, డాక్టర్ కోయి కోటేశ్వరరావు, డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డీన్లు ఆచార్య ఎన్ కిషన్, ఆచార్య జీబీ రెడ్డి, ఆచార్య బి సుధాకర్ రెడ్డి, డాక్టర్ మిరియాల రమేష్, ఆచార్య బి సరిత, ఆచార్య రేఖ, మాధవి, పాల్గొన్నారు.